పాట - 1

1. వారసులం - మేం వారసులం - దేవుని వారసులం

దైవములం - మేం దైవములం - దేవుని కుమారులం

యేసయ్య రక్తములో, యేసయ్య వాక్యముతో కడుగబడిన పరిశుద్ధులం

యేసయ్య రూపములో, యేసయ్య పోలికగా మార్చబడిన పరిచారకులం

క్రీస్తుతోడి వారసులం, క్రీస్తు చేసిన దైవములం

క్రీస్తులోనే మేమున్నాం, క్రీస్తు వంటి సింహాలం

ఉన్నవైన రానున్నవి ఏవైన, కరువైనా హింసైనా శ్రమయైనా

మరణమైనా, జీవమైనా, ప్రధానులైనా...

దేవుని ప్రేమనుండి ఎడబాపనేరవు మము

2. యాజకులం - మేం యాజకులం - దేవుని యాజకులం

రాజులము - మేం రాజులము - క్రీస్తులో రాజులము

పరలోక రాజ్యమున, తండ్రి కుడి పార్శ్వమున, కూర్చుండిన అభిషిక్తులం

యేసయ్య దేహముగా, ఈ భువిపై సంఘంగా, ప్రభుయేసుతో ఏలెడివారం

క్రీస్తుతో జతపనివారం - క్రీస్తు ఆత్మకు నిలయాలం

క్రీసు పంపిన జాలరులం - క్రీస్తు వదిలిన బాణాలం

వెలుగువలె చీకటిని తరిమేస్తాం, ఉప్పవలె సారాన్ని పంచేస్తాం

కొండలైనా, మెట్టలైనా, అగాధమైనా...

దేవుని కృప నుండి ఎడబాపనేరవు మము

3. క్రైస్తవులం - మేం క్రైస్తవులం - దేవుని సంబంధులం

ప్రేమికులం - మేం ప్రేమికులం - దేవుని ప్రేమికులం

యేసయ్య సిలువనుండి, ఖాళీ సమాధినుండి, ఉదయించిన ఉరిమెడివారం

దేవునికి మనష్యులకు, మధ్యవర్తియైయున్న, యేసయ్యకు ప్రియశిష్యులం

క్రీస్తు ప్రేమకు చిహ్నాలం, క్రీస్తు సిలువకు సాక్ష్యాలం

క్రీస్తు యేసే మా మార్గం, క్రీస్తుతోనే మా పయనం

ఒత్తిడైనా లోకానికి తలవంచం, అక్కరంటూ ఏ నరుని యాచించం

ప్రభుని నమ్మినాం, విశ్వాస విజయులం, తెగువ చూపుతాం...

దేవుని శక్తిని మేం ఎరిగినవారం

పాట -2

సర్వ శరీరుల దేవుడా ! నీకసాధ్యమే లేదయ్యా !

చాచిన నీ బాహువుతో, భూమి ఆకసాలు చేసితివే !

నిన్న నేడు నిరంతరం ఏకరీతిగుంటివే !

"లేనే లేదయ్యా ! మా యేసయ్యా !

నీకసాధ్యమైనదేది లేదయ్యా !"

1. ఆదాము హవ్వలను చేసినట్టి దేవా ! 'సృష్టికర్త' నీకే స్తోత్రము

హేబేలు అర్పణను అంగీకరించిన, 'గొర్రెపిల్ల దేవా' స్తోత్రము

హనోకును నీతో కూడ నడిపినావు

నోవాహును ప్రళయ జలము నుండి కాచినావు

సర్వశక్తుడా - నీతిమంతుడా - మార్పులేని మాదేవుడా !

2. అబ్రాహాముతో...నిబంధనను చేసినావు, 'అబ్రాహాము దేవా' స్తోత్రము

ఇస్సాకే వాగ్దాన పుత్రుడన్నావు, 'ఇస్సాకు దేవా' స్తోత్రము

యాకోబును ఇశ్రాయేలుగా మార్చినావు

యోసేపును పెద్ద రాజుగా చేసినావు

శ్రీమంతుడా ! యాకోబు దేవుడా ! చూచుచున్న మా దేవుడా !

3. మోషేతో పొదనుండి మాటలాడినావుగా ! 'ఉన్నవాడా' నీకే స్తోత్రము

ఎర్రసంద్రమున్ రెండు పాయలుగా చీల్చినావు, 'భీకరుండా' నీకే స్తోత్రము

యెహోషువాకై సూర్యచంద్రులను ఆపినావు

కాలేబుకు యౌవన బలమును ఇచ్చినావు

మేఘ స్థంభమా ! అగ్ని స్థంభమా ! 'చీల్చబడిన బండ' దైవము !

4. గిద్యోను సైన్యముకు జయమునిచ్చినావుగా, 'విజయశీలుడా' స్తోత్రము

సమ్సోనుకు సింహాబలమునిచ్చినావుగా, 'యూదా సింహాము' స్తోత్రము

బోయజుతో రూతును విమోచించినావు

సమూయేలును మందసం నుండి పిలిచినావు

పరిశుద్ధుడా ! విమోచకుడా ! ఎబినేజరు స్తోత్రము

5. దావీదు నా హృదయాను సారుడంటివే - 'రాజాధిరాజా'స్తోత్రము
సోలోమోనుకు ఆత్మజ్ఞానమెంతో యిచ్చినావు - 'అనంతజ్ఞాని' స్తోత్రము
ఏలియాకై అగ్ని పంపి నీవు గెలిచినావు
ఎలీషాకు రెండంతలాత్మను నిచ్చినావు
ఆత్మరూపుడా ! రోషవంతుడా ! జీవము గల దేవుడా !

6. నె-హే-మ్యాతో పడిన గోడలు కట్టించినావు -'యెరూషలేము దేవా' స్తోత్రము
జెరుబ్బాబేలు నడ్డగించు కొండనణపినావు - 'మందసపు దేవా' స్తోత్రము
ఎస్తేరుచే రాజు ఆజ్ఞనే మార్చినావు
దానియేలును సింహాల నుండి బ్రోచినావు
షద్రక్, మేషాకు, అబెద్నగోలదేవుడా ! నిత్యరాజ్య స్థాపకుడా !

7. యెహోషాపాతుకై పోరు సలిపినావు 'యుద్ధశూరుడా' స్తోత్రము
యబ్బేజు సరిహద్దులిస్తరించినావుగా - 'యజమానుడా' స్తోత్రము
హిజ్కియాకు ఆయుష్షు నీవు పెంచినావు
యెషయాకు నీ దర్శనమును  చూపినావు
మహిమ రూపుడా ! నిత్యజీవుడా ! సింహాసనాసీనుడా !

8. యోబుకు రెట్టింపు దీవెనిచ్చినావుగా - 'నమ్మదగిన దేవా' స్తోత్రము
యోనాను చేప కడుపునుండి లేపినావుగా - 'దీర్ఘశాంతుడా' స్తోత్రము
యెహెజ్కేలుపై నీ ఆత్మ హస్తముంచినావు
యోహానును త్రోవ సరళపరచ పంపినావు
ప్రవచనాత్ముడా ! మనుష్యకొమరుడా ! ప్రవక్తలంధరికి దేవుడా !

9. కృపసత్యములు మాకై తెచ్చినావుగా - 'యేసుదేవా' నీకే స్తోత్రము
తండ్రి చిత్తము అంతా నెరవేర్చినావుగా - 'దేవాతనయుడా' స్తోత్రము
రక్తధారతో మా పాపమంతా కడిగినావు
మృత్యుంజయుడవై - సమాధి గుండె చీల్చినావు
పునరుత్థానుడా ! అభిషిక్తుడా ! పాపుల రక్షకుడా !

10. పేతురును బండలా స్థిరము చేసినావుగా - 'పరిశుద్ధాత్ముడా' స్తోత్రము
సౌలును అపోస్తలునిగా మార్చినావుగా - 'ఆశ్చర్యకరుడా' స్తోత్రము
యోహానుకు నీ రాజ్యమహిమ చూపినావు
సంఘానికి యిపుడు తోడుగా ఉండినావు
పెండ్లికొమరుడా ! ప్రేమ రూపుడా ! రానున్న మా దేవుడా !

పాట - 3

మృత్యువే ముందర ఉన్నా - శత్రువే చుట్టేస్తున్నా
సైన్యమే ఎదురొస్తున్నా - భయమేమి లేదన్నా
దీర్ఘ దేహులైనా - ఆజానుబాహులైనా
ఎత్తైన దుర్గాలైనా - మనకేమికాదన్నా
జలములలో బడి మేము దాటిననూ, అవి మమ్ము ముంచేయవు
అగ్నిలో బడి మేము నడచిననూ, జ్వాలలు మము కాల్చవు
"యెహోవా నిస్సియే - ప్రభువే మా ధ్వజము - సైన్యముల అధిపతే మా తోడు
యెహోవా ఎల్‌షదాయ్ - సర్వశక్తుడు - ఎంతటి శత్రువైనా ఉరుకుతాడు
Hallelujah Hallelujah యేసయ్యే మా బలము
Hallelujah Hallelujah సిలువే మా అతిశయము
Hallelujah Hallelujah - ॥3॥ - హోసన్నా జయం
Hallelujah Hallelujah - ॥3॥ - మనదేలే జయం"

1. మా దారికడ్డున్న సంద్రాన్ని - పాయలుగా చీల్చేసెనే
మము తరుము ఆ శత్రుసైన్యాన్ని - జలములలో హతమార్చెనే
యొర్దానే అయినా - మాకు దారి ఇచ్చును
యెరికో గోడైనా - మా ముందు కూలును
మాలోన ఉన్నవాడు, లోకంలో ఉన్నవాని కంటే బహు గొప్పవాడు
మా ప్రభువు యేసయ్య బలాతిశయముచే శత్రువులు లొంగుతారు

2. మా మందపై దుముకు సింహాన్ని - ప్రభు ఆత్మ చీల్చేసెనే

గర్జించు ఆ క్రూర మృగాన్ని - ప్రభు సిల్వ గెల్చేసెనే

గొల్యాతే అయినా - ఒక రాయి చాలును

అధిపతులే అయినా - ప్రభు మాట చాలును

రాజులను గద్దించి, రాజ్యాల్ని కదిలించి, ప్రభు మమ్ము స్థాపించాడు

తన కంటిలో పాపలా మమ్ము కాపాడి, చిరకాలం నడిపిస్తాడు

3. గుఱ్ఱాలు, రథాలు, ఖడ్గాలు - శత్రువుకు బలమాయెనా !

యుద్ధాన ఆ చిన్న అస్త్రాలు - అక్కరకు వస్తాయనా !

రక్షణ యిచ్చేది - యెహోవా దేవుడే

విజయమునిచ్చేది - ప్రభు యేసు ఒక్కడే.

రథములను కాల్చేసి, విల్లులను విరిచేసి, బల్లెము తెగనరుకుతాడు

ఆ శత్రుశిబిరంలో అలజడిని సృష్టించి, పరుగులు పెట్టించేస్తాడు

4. సాతాను మమ్ములను జల్లింప - ఆనాడు కోరెను గదా !

మమ్ములను మ్రింగేయ కపటంగా - తిరుగాడుచుండెను గదా !

శత్రువు యోచనలు - ప్రభు వ్యర్థపరచెను

శత్రువు ఎదురుగనే - భోజనమునిచ్చెను

అంధకార రాజ్యాలకే, మమ్ము ప్రభువు, ప్రమాదంగ మార్చినాడు

సాతాన్ని ప్రతిచోట, మా పాదముల క్రింద, చితక త్రొక్కిస్తున్నాడు.

పాట - 4

**చలో చలో ఆగే చలో ఈషు కె సాత్ చలో**

**చలో చలో ఆగే చలో ఈషు కె పాస్ చలో**

వెనకున్నవి మరచి **ఆగే చలో**

ముందున్న వాటికై **జోర్ సె చలో**

గత పాపమంతా యేసయ్యకిచ్చేయ్

గత ఓటమంతా ప్రభు చెంత పెట్టేయ్

యేసు వైపే చూస్తూ......**చలో చలో చలో చలో చలో చలో**

1. దావీదు పాపము చేసినప్పుడు - సాతాను చేతికి చిక్కినప్పుడు

కథయే ముగిసెనా ! NO...NO...NO..

తన యాత్ర సమసెనా ! NO...NO...NO...NO...

దావీదు పాపము కప్పినప్పుడు - ప్రభువైపుకే తిరగనప్పుడు

ప్రభువు మరిచెనా ! NO...NO...NO...

ప్రభువతని విడిచెనా ! NO...NO...NO...NO..

తన చెయ్యి చాపాడు - ప్రవక్తను పంపాడు - తన వాక్కు తెలిపాడు

తండ్రి కుమారున్ని సరిచేయునట్లుగా, సరిచేసి నిలిపాడు

He loves you - ॥3॥ , No matter what you have done

He loves you - ॥3॥ , forever loves you

దావీదు విరిగి నలిగాడు - వినయంగా క్షమకై వేడాడు

కృపను కోరెను Hu...Hu...Hu...

ప్రభు దయకై ఏడ్చెను Hu...Hu...Hu...Hu...

ఆ తండ్రి ప్రేమతో కదిలాడు - నా హృదయానుసారుడా అని పిలిచాడు

కృపను యిచ్చెను Hu...Hu...Hu...

తన దయతో కప్పెను Hu...Hu...Hu...Hu...

తన ప్రేమకు సాక్షిగా, దావీదును మలిచాడు, నిబంధన నిలిపాడు

ప్రభువైన యేసును దావీదు పుత్రునిగా, ఈ భువికి పంపాడు

He wants you - ॥3॥ , Come back to Him, as you are

He wants you - ॥3॥ , He restores your soul

2. లోకాన శోధన ఎగసినప్పుడు - సుళువుగా  చిక్కులు పెట్టునప్పుడు
లొంగిపోదువా    NO...NO...NO...
నీ పిలుపు మరుతువా    NO...NO...NO...NO...
సాతాను అంబులు వేసినప్పుడు - యుద్ధాన గాయము తగిలినప్పుడు
పారిపోదువా    NO...NO...NO...
నీ వెన్ను చూపుదువా    NO...NO...NO...NO...
నీకు విరోధముగా  రూపింపిబడిన ఏ ఆయుధము నిలువలేదు
సర్వాంగ కవచాన్ని ధరియించు ఎప్పుడూ, ఏ హాని దరికి రాదు ॥3॥
He helps you - ॥3॥ , to overcome temptations
He helps you - ॥3॥ , to win every fight
పందెంలో అలసట వచ్చినప్పుడు - అడుగైన ముందుకు కదలనప్పుడు
ఆగిపోదువా     NO...NO...NO...
నీవు వెనుకతీతువా    NO...NO...NO...NO... నీవు ఓడిపోదువా
జనమంతా నిన్ను ద్వేషించినప్పుడు - దూషించి నిందలు మోపినప్పుడు
కృంగిపోదువా    NO...NO...NO...
ప్రభు పనిని ఆపుదువా    NO...NO...NO...NO...
విశ్వాసకర్తయగు యేసువైపే చూస్తూ పరుగెత్తు ఓపికతో
ప్రభువిచ్చు ఆ దివ్య కిరీటములకై కనిపెట్టు ఆసక్తితో
He`s with you - ॥3॥ , to strengthen you, all the time
He`s in you - ॥3॥ , to bringout the best

పాట - 5

కొండలతో చెప్పుము కదిలిపోవాలని
బండలతో మాట్లాడుము కరిగిపోవాలని
నమ్మకట నీ వలనైతే
సమస్తం సాధ్యమే - ॥3॥

"మాట్లాడు, మాట్లాడు మౌనముగ ఉండకు
మనసులో సందేహించక మాట్లాడు
మాట్లాడు, మాట్లాడు మౌనముగ ఉండకు
యేసుని నామములోనే మాట్లాడు"

1. యేసయ్య ఉన్న దోనెపైన తుఫాను కొట్టెనే !
యేసయ్య దోనె అమరమున నిద్రించుచుండెనే !
గాలిపైకి లేచి, అలలు ఎంతో ఎగసి, దోనెలోనికొచ్చెను జలములు జోరున
శిష్యులేమో జడిసి, వానలోన తడిసి, బహుగ అలసిపోయే !
ప్రభువా ప్రభువా, లేవవా త్వరగా, మేము నశించిపోతున్నామని
ప్రభువును లేపిరి, తమలో ఉంచిన దైవశక్తి మరచి !

రక్షకుడు పైకి లేచాడు, శిష్యులకు చేసి చూపాడు, పరిస్థితులతో మాటలాడాడు
ఆ గాలినేమో గద్దించి, తుఫాన్ని ఆపేసి, నిమ్మళపరిచాడు
శిష్యులను తేరిచూచాడు, విశ్వాసం ఎక్కడన్నాడు, అధికారం వాడమన్నాడు
యిక మనమంతా, ప్రభులాగ, చేసేసి, గెలిచేసి, ప్రభునే స్తుతిద్దాము
జై...జై...జై...జై...జై...జై...జై...జై... **ఈషు మసి కి జై !**
యేసుకే జై...జై...జై...జై..., ప్రభువుకే జై...జై...జై...జై...

2. పరలోక రాజ్యతాళాలు మన చేతికిచ్చెనే !

పాతాళలోక ద్వారాలు నిలువనేరవనెనే !

కన్నులెత్తి చూడు, తెల్లబారె పైరు, కోతకొచ్చి నిలిచెను మనకై నేడు

వాక్యముతో కదిలించిన చాలు, కోత పండగేలే

కాపరి లేని గొర్రెలు వారని, కనికరపడెను ప్రభువు నాడు

క్రీస్తుని కనులతో చూద్దామా, ఆ తప్పిపోయిన ప్రజను

ప్రభులాగ వారిని ప్రేమిద్దాం, సాతాను క్రియలు బంధిద్దాం, విశ్వాస వాక్కు పలికేద్దాం

యిక ఆ తండ్రి చిత్తాన్ని యేసయ్యతో కలిసి సంపూర్తి చేద్దాం

పరలోకరాజ్య ప్రతినిధులం, తాళాలు యింక తెరిచేద్దాం, ఆత్మలను లోనికి నడిపిద్దాం

యిక సంఘంగా ఏకంగా పాడేద్దామందంగా **ఈషు మసి కి జై !**

జై...జై...జై...జై...జై...జై...జై...జై... **ఈషు మసి కి జై !**

యేసుకే జై...జై...జై...జై..., ప్రభువుకే జై...జై...జై...జై..

పాట - 6

1. పాపమనే 'చీకటిలో' - లోక ఆశ 'దాహములో'
రగులుకుంది 'మరణపు అగ్ని' - తరుముతోంది మానవ జాతిని
దైవ న్యాయ 'చట్టములో - పాప శిక్ష ఫలితములో
కమ్ముతోంది 'ఉగ్రత' అగ్ని - అంతులేని 'నరకపు అగ్ని'
వ్రతముల 'జలములు' పోసిననూ, జపముల 'వాయువు'లూదిననూ
' రెండవ మరణపు' 'మండెడు గంధక' మంటలు ఆరునా !
కొండల గుహలో దాగిననూ, బిలముల గదులలో దూరిననూ,
ఎదురే ఎరుగని దేవుని తీక్షణ జ్వాలలు ఆగునా !

Here comes the Savior, Savior, **JESUS CHRIST THE LORD**
Here comes the Redeemer, Rescuer, **THE ONE AND ONLY LORD**

మనలను ఎంతో 'ప్రేమించి', 'మన బదులే' తను మరణించి,
'మనదగు' పాపపు శిక్షను తన 'దేహము'లో భరియించెన్.
తన 'రక్తమునే' చిందించి, 'దేవుని నీతిని' నెరవేర్చి,
'మరణము గెలిచి', ధీరుడై లేచి, మనలను 'తప్పించెన్.' ॥ Here ॥

2. యేసుక్రీస్తు 'రక్తములో' - 'కృపలు' కురియు కలువరిలో
'దైవ ప్రేమ' కనుబడుచున్నది - 'పాప క్షమ'ను అందిస్తున్నది
యేసుక్రీస్తు 'నామములో' - చీల్చబడిన 'దేహములో'
'దాగుచోటు' సిద్ధముగున్నది - శిక్షనుండి తప్పిస్తున్నది
ఎంతటి 'పాపి'వి నీవైనా, ఎంతటి నేరము చేసున్నా,
ఆ ప్రభు 'సిలువలో' చాచిన చేతులతో నిను పిలుచుచుండెన్
'దేవుని కృపకు' విలువిచ్చి, యేసుకు 'హృదిలో' చోటిచ్చి,
యేసుని 'ప్రభువుగా' స్వీకరించిన 'జీవము' నీదగున్

Here comes the Savior, Savior, **JESUS CHRIST THE LORD**
Here comes the Redeemer, Rescuer, **THE ONE AND ONLY LORD**

‘దేవుని రాకడ’ సమీపము, ‘మారుమనస్సెంతో’ అవసరము
‘నమ్మి’ ‘బాప్తీస్మము’ పొందినచో ‘రక్షణ’ పొందెదవు
‘దేవుడు ఉండెడి రాజ్యములో’, బాధయే ఉండని దేశములో
‘శాశ్వత జీవము’, ‘నిత్యానందము’, ‘శాంతి’ని పొందెదవు ॥ Here ॥

పాట - 7

ఆశ్చర్యకరమైన కృప నీది యేసయ్య !
అద్భుతమైనట్టి ప్రేమ చూపినావయ్యా !!
చీకటిలో ఉన్న నన్ను, నీ వెలుగులోనికి
నడిపించినావు దేవా ! స్తోత్రాలయ్యా !!

“పరిశుద్ధ జనముగా, నీ సొత్తుగా, నన్ను చేశావయ్యా !
నీ వంశపు యాజక రాజుగా, నన్ను మలిచావయ్యా !! ”

1. గురియే లేక తిరిగితిని - నే దారి తొలగితిని
తప్పిపోయి దొరికితిని - చనిపోయి బ్రతికితిని
నను నీవే వెదకినావు, కృపతో రక్షించినావు
నీలోనే ఉంది దేవా ! నా జీవము !!

2. మునుపు నీకు శత్రువును - యిపుడైతే పుత్రుడను
మునుపు దూరస్థుడను - యిపుడు నీ వాడను
నీవేగా మొదట నన్ను, ప్రేమించి మార్చినావు
ప్రచురింతునయ్యా దేవా ! నీ గుణములన్ !!

3. పాపమంతా తొలగించి - నీ నీతినిచ్చితివి
కొత్త సృష్టిగ చేసి - ఉంగరము తొడిగితివి (అధికారమిచ్చితివి)
నను నీవు కౌగలించి, నీ ప్రేమనంత చూపి
సువార్త జోళ్ళు తొడిగి, పంపావుగా !!

పాట - 8

గడ గడ గడ గడ గడ గడ ధ్వని పుడుతోంది

జల జల జల జల జల జల ప్రవహిస్తోంది

కణ కణ కణ కణ కణ కణ అగ్నోస్తోంది

బలమైన అభిషేకం దిగి వస్తోంది

Hallelujah Hallelujah Hallelujah Hallelujah ॥2॥

ప్రతి కాడి విరుగును అభిషేకంతో (Repeat)

ప్రతి కట్టు తొలగును అభిషేకంతో (Repeat)

తన బాహువు చాపాడు Hallelujah Hallelujah

మన మధ్యకు వచ్చాడు Hallelujah Hallelujah

తన బాహువు చాపాడు - మన మధ్యకు వచ్చాడు - త్రిత్వంలో ఒకరైన 'జీవాత్ముడు'

పరిశుద్ధాత్ముడు, పరిశుద్ధాత్ముడు

మన ప్రియతండ్రిని హెచ్చించే మన దేవుడు

పరిశుద్ధాత్ముడు, పరిశుద్ధాత్ముడు

మన యేసయ్యను ఘనపరిచే మన ఆప్తుడు

1. శూన్యపు జలముపై, సృష్టిని పొదిగిన, పావురము నీవే గదా !

ఎండిన ఎముకలకు, జీవమునిచ్చిన, జీవజలము నీవే గదా !

ఆదరణకర్తవై మమ్మాదరించుమా, మా ఉత్తరవాదివై నడిపించుమా ॥ శూన్యపు ॥

జీవపు ఊట ఉబుకును గాక !

శూన్యపు బ్రతుకు ఫలించును గాక ! ॥2॥

- యేసయ్య నామంలో - యిపుడే ఆత్మాభిషేకంతో ! ॥2॥

ప్రతి శాపం తొలగును అభిషేకంతో (Repeat)

ప్రతి లోపం సరిఅగును అభిషేకంతో (Repeat)

- యేసయ్య నామంలో - యిపుడే ఆత్మాభిషేకంతో ! ॥2॥

2. ప్రభావము చూపుతూ, ప్రభువులో రగిలిన, అగ్నిజ్వాల నీవే గదా !

ప్రాణము పెట్టినట్టి, క్రీస్తును లేపిన, ప్రభు బాహుబలము నీవే గదా !

నీ ఆత్మ ఫలమును ఫలియింపజేయుమా - క్రీస్తేసుని పోలికలో మము

మలచుమా ॥ప్రభావము॥

ఉజ్జీవాగ్ని రగులును గాక !

దేవుని సైన్యం లేచును గాక !

- యేసయ్య నామంలో - యిపుడే ఆత్మాభిషేకంతో ! ॥2॥

ప్రతి పాపం పరుగెత్తును అభిషేకంతో (Repeat)

ప్రతి ఆత్మ మండును అభిషేకంతో (Repeat)

- యేసయ్య నామంలో - యిపుడే ఆత్మాభిషేకంతో ! ॥2॥

3. పాపిని కొత్తగా, జన్మింపజేసెడి, దైవశ్వాస నీవే గదా !

మధ్యాకాశముకు, సంఘమునెత్తెడి, బలమైనగాలి నీవేగదా !

కన్నుల వెలిగించుమా, రక్షణ అందించుమా, సర్వసత్యమునకు నడిపించుమా ॥పాపిని॥

మెల్లని స్వరము విందురు గాక !

ఆత్మచే ముద్ర పొందెదరు గాక ! ॥2॥

- యేసయ్య నామంలో - యిపుడే ఆత్మాభిషేకంతో ! ॥2॥

ప్రతి ఉచ్చు తొలగును అభిషేకంతో (Repeat)

ప్రతి మృతుడు బ్రతుకును అభిషేకంతో (Repeat)

- యేసయ్య నామంలో - యిపుడే ఆత్మాభిషేకంతో ! ॥2॥

4. శక్తితో నింపెడి, విడుదలనిచ్చెడి, తైలము నీవే గదా !

చల్లటి స్పర్శతో, ఐక్యతనిచ్చెడి, పరలోక మంచు నీవే గదా !

నీ ఆత్మ వరములతో మమ్ములను నింపుమా - బలమైన కార్యములుచేయించుమా !

॥ శక్తితో ॥

ద్వేషం, క్రోధం తొలగును గాక !

క్రీస్తుని మనస్సు కలుగును గాక ! ॥2॥

- యేసయ్య నామంలో - యిపుడే ఆత్మాభిషేకంతో ! ॥2॥

ప్రతి దయ్యము వదులును అభిషేకంతో (Repeat)

ప్రతి రోగము కుదురును అభిషేకంతో (Repeat)